పని ఉండి బెజవాడ వెళ్ళాను! ఉద్యోగరీత్యా ఈ మధ్య వదిలి వెళ్ళవలసి వచ్చింది గాని—అసలు పుట్టింది, పెరిగిందీ కూడా ఇక్కడనే అవటంవలన ఆ ఊరులో ఎనలేని ఆత్మీయత కనబడుతుంది నాకు.


తిరిగి తిరిగి బాగా ఎరిగిన వీధుల వెంట చకచక నడిచి వెడుతున్నాను. ఎరుగున్నవారి పలకరింపులతో, పరిచయస్తుల చిరునవ్వులతో సాగిపోతున్న నాకు హఠాత్తుగా చలపతి కనపడ్డాడు!


ప్రపంచంలో ప్రతి మానవుడికీ ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. ఏదో ఒకవిషయంలో. నాకు తెలిసినంతవరకు మా చలపతిలో ప్రత్యేకత! ఏమీ లేకపోవటమే ఓ ప్రత్యేకత!

“ఏయ్ యూ, ఎప్పుడు రావటం? బొత్తుగా నలుసయిపోయావు!” అంటూ భుజం మీదచేతులు వేశాడు.

కాలేజీలో చదువుకునే రోజుల్లో మా మిత్ర బృందమంతా వీడన్న ప్రతి మాటనీ వ్యాఖ్యానించేవాళ్ళం! ఆ అలవాటుకొద్దీ —

“వస్తున్నది చేతిలో పంచీతో -నుంచున్నది బస్సుస్టాండు ప్రాంతం! సూర్యుడికిన్ ప్రశ్న అవసరమనే అనుకుంటున్నావా?” అనడిగాను నవ్వుతూ.





# మగువ మగడు

సింగరాజు రామచంద్రమూర్తి

“ఇంకా నీపాత ధోరణి పోలేదే!...కాఫీ పోయిస్తాను పద” అంటూ హోటలుకి దారి తీశాడు.

కాఫీ కప్పుల మధ్య మూడేళ్ళ చరిత్ర సింహావలోకనం జరిపాం!

మనకి కావలసిన వాళ్ళకి ఒక ముఖ్య విషయం చెప్పాలనుకుని, దాన్ని ఎలా చెప్పాలో తెలియక తికమక పడటం — అది మరీ ఆనంద హేతువయితే కొద్దిగా చిరునవ్వు ఆపుకుంటుండటం—ఎవరికయినా సహజం!

ఇక ఉండబట్టలేక అడిగేశాను—

‘అసలు విషయాలు ఏమయినా ఉన్నాయేమిట్రా?—పెళ్ళి విషయం ఏమయినా కదిలిందా?” అని.

అయిదడుగుల పైచిలుకు మనిషి సిగ్గుతో ముడుచుకు పోయాడు! కాసేపాగి —

“ఈ దెబ్బతో మీరు నన్ను ‘సుబ్బారాయుడు’ అని అనలేరు” అన్నాడు.

నాకు నవ్వొచ్చింది.

మావాళ్ళంతా వీడిని ఆపేరుతో పిలిచేవారు!

“అసలు కథేమిట్రా?”

సిగ్గుపడుతూ, మాటలు మధ్య మధ్య మింగుతూ చెప్పుకొచ్చాడు. దాని సారాంశం —

వీడు పని చేస్తున్న ఆఫీసులో సావిత్రి అనే ఆవిడ పనిచేస్తోందట. కారణం ఏమైనా కానీయండి — చేరిన రోజునుంచి మా వాడి

మీద స్నేహభావంతో ఉండి కలిసి మెలిసి ఉంటేవారట! ఆ స్నేహం క్రమేణా మారి ప్రేమగా పరిణామం చెంది – ఇప్పుడు ఆ అమ్మాయినే మా వాడు పెళ్ళి చేసుకోబోతున్నాడుట!

'మరేమి "మాలా సిన్హా"కి నకలనుకో" అన్నాడు రెజానెలగా!

ఇండియా పంపించి కెట్ సూర్యుడిలోకి దూసుకుపోయింది – అన్నంత ఆశ్చర్యం కలిగింది నాకు.

వీడిలో ఏమి చూసి ఆ అమ్మాయి ప్రేమించింది? అసలు ఆవిడ ఎటువంటిది? వగైరా ప్రశ్నలు నాతలలో ముసిరాయి.

"ఆవిడకి వాళ్ళవాళ్ళు లేరా?" అడిగాను.

"ఉన్నారుటగాని వాళ్ళ పద్ధతులు నచ్చక సంబంధం తెంచేసుకుందిట. ఇక పోతే –' అని కానేపాగి "మా వాళ్ళు అవునన్నా, కాదన్నా నేను లెక్క చేయబోవటం లేదు!" అన్నాడు ధీమాగా.

చరిత్రలో చాలా యుద్ధాలు ఆడదాని వల్ల జరిగాయి! గొప్ప కళాఖండాలు ఆడదానికోసం వెలిశాయి! – ఆడది త్యాగాలు చేయగలదు చేయించనూగలదు!

ఇన్నాలో ఈమాటలు ఎవరైనా అంటే– "పనిలేక పోతేసరి" అనుకునేవాడిని.

కాని ఈ నాడు సరికొత్త ఉదాహరణమా చలపతి.

"పెళ్ళికూడా రెండుమూడంటికి తెలియకుండా జరిగిపోతుంది. మన వాళ్ళు ముఖ్యులు మట్టుకు వస్తారని చెప్పాను. సావిత్రమయితే వరకు ఎవరిని పిలవద్దని చెప్పింది! ఆవిడది మీ ఊరిదగ్గరే–మనవాళ్ళే..."

"పేరేమిటన్నావు?"

"సావిత్రి–ఎమ్. ఏ."

మొదటిలో పొరలమధ్య ఎక్కడనో ఈ పేరు విన్నట్టయింది. కాని ఎంతసేపు ఆలోచించినా లాభం లేకపోయింది!

వాడిదగ్గర శెలవుతీసుకుని రాత్రికి ఇంటికి బయలుదేరాను.

ధర్మరాజు కుంతీదేవిని – తద్వారా స్త్రీజాతిని — శపించాడుట, "మీనోట్లో నువ్వుగింజ నానదని." ముఖ్యమయిన విషయాలు ప్రచారం చేయడానికి మగవాళ్ళుకూడా శక్తివంచన లేకుండా కృషి చేసారుగాని–విషయానికి మెరుగుపెట్టి పట్టిసేన కవ్వటంలో ఆడవారికి అగ్రతాంబూలం!

కాళ్ళు కడుక్కుని తుడుచుకుని చేతిలో ఉంగరం అంగుళిని—

'ఏమిటంతి విన్నారా?" అడిగింది మా వసంత.

"నువ్వు చెప్పేదేమిటో చెప్పాక, నేను అంతకన్నా ముఖ్యమయినది చెప్తాను" అన్నాను నవ్వుతూ.

చలపతి మా ఇంటిల్లిపాదికీ తెలుసు.

'మా ఊరి లింగమూర్తిగారి కోడలు లేదూ – ఆ అమ్మాయి మళ్ళీ పెళ్ళి చేసుకోబోతోందిట" అంది.

"ఇంతేనా – మా చలపతి ప్రేమవివాహం చేసుకోబోతున్నాడు" అన్నాను.

ఈ దెబ్బతో మరుమాటలేకుండా ఆశ్చర్యపడిపోతుందనుకున్న వసంత ఒక్క క్షణం ఆలోచించి—

'దంపతి ఉంటున్నది బెజవాడలో కదూ?" అనడిగింది.

"అవును" అన్నాను.

"ఇంకా మీకు అర్థంకాలేదూ?" అనడిగి ఫక్కున నవ్వేసింది. ఇంకా ఎప్పటికీ కాదన్నట్టుగా!

"ఏమిటే అదేమిటి?"

"మీ చలపతి చేసుకునేది మా సావిత్రినే అయుంటుంది!" అంది ఒకటీ ఒకటీ రెండు అన్నంత సింపుల్ గా!

ఆడవాళ్ళు ఉద్యోగాలు చేస్తుంటే వాళ్ళు 'ఫెయిర్ సెక్స్' కాబట్టి ఇన్సూరెన్సు మార్కెట్లో బాగా వస్తే వాళ్ళని సంతోషపెట్టేందుకు వేశారని – అనుకుని సమాధానపడే ప్రయోజకులు ఇంకా ఉండటం ఆశ్చర్యకరం!

సినిమాలో హీరోకి మొదట ఒక దెబ్బతో మతిపోయి మళ్ళీ గ్రూప్ ఫోటోకి కొంచెం ముందొస్తుగా మరోక షాక్ తో తెలివొస్తుంది!

వాడు చెప్పినప్పటినుంచి జరిగిన విషయం మా వసంత ఇట్టే చెప్పేసింది!

"మీ సావిత్రి బి. ఎ. అనర్సు పాసయింది కదూ?"

"అవును. పైగా... ఆఫీసులో పని చేస్తోంది."

సంశయం పూర్తిగా నివృత్తి అయిపోయి ఆలోచనలోకి జారిపోయింది మనస్సు—

మేనరికాలు అనుశ్రుతంగా పాటిస్తున్న కుటుంబాల్లో – అవి అలాగే పాటించబడాలన్న పట్టుదల పెళ్ళి చేసుకోబోతున్న వారి

మాస్టారు: నిన్న చెప్పిన పద్యాలు చెప్పరా గోపీ. (గోపి ఒక పద్యం చెప్పి ఊరుకుంటాడు)

మాస్టారు: మిగతా రెండు పద్యాలు చెప్పరా.

గోపీ: అన్నం అంతా చూడకు, ఓ మొతకూరా స్త్రీ చాలన్నాను కద శి

దేవులపల్లి శాస్త్రి.

ఇష్టాయిష్టాల్ని చెవిపెట్టనివగు!

స్కూల్ ఫైనల్ చదివే రోజుల్లోనే సావిత్రికి తన మేనల్లుడితో వివాహం స్థిరపరిచారు సుబ్బారావుగారు.

"నాకు ఇప్పుడు పెండ్లి వద్దు చదువుకుంటాను" అని ఎంతగా గోలపెట్టి ఏడ్చినా ఆ అమ్మాయిమాట వినిపించుకున్న వారు లేకపోయారు!

అప్పటికి రమణమూర్తి–అంటే సావిత్రికి కాబోయేభర్తకూడా ఆ క్లాసే చదువుతున్నాడు – కాకపోతే అది మూడవసారి!

'ఎక్కడయినా బావే కాని...' అన్నట్టు కట్నం దగ్గర మట్టుకు నిక్కర్చిగా నే బేరాలు సాగాయి. పెళ్ళి బాగా ఉన్నవాళ్ళు. రెండు మూడు లక్షల ఆస్తి ఉండి అంతటినీ భరించేందుకు ఒక్కడే కొడుకుడు!

"పదివేలు కట్నం ఇస్తేగాని—అదయినా అన్నగారికాబట్టి—అది నా ఇంటికోసలు అయేందుకు వీలులేదు" అంది కాంతమ్మగారు—సావిత్రికి సయానా మేనత్త!

అన్నిటికీ ఒప్పుకున్నారు సుబ్బారావుగారు!

"ఆ డబ్బు నేను చదువుకుందుకు ఖర్చు చేయినాన్నా—నన్నూ అన్నయ్యతో పాటు చదివించు" అంది సావిత్రి.

మేనరికం మోజులో ఆమాటలు చెవిని పెటలేదు ఆయన

ధనం పెంచిన పామేకదా అని చేరదీస్తే కన్నునని కాటేసుకనూవదు.

డబ్బుకలిగించే అహంకారం బంధుత్వాన్ని చెవికెక్కనీయదు.

మనసుల్లో ముందు ఆనుకుని పెరిగిందికదా– ఈ నాడు నా పరిస్థితి కొంచెం చితికి తే మట్టుకు నన్ను కాదంటుందా అన్నధైర్యంతోనే శక్తిలేకపోయినా పదివేలకి ఒప్పుకున్నారు సుబ్బారావుగారు.

మూడుముళ్ళు పడినా పత్నీలో పదివేలు కనబడకపోవటంతో చిందులు తొక్కింది కాంతమ్మగారు.

"చేతికందటం ఆలస్యంఅయిందమ్మాయ్, ప్రస్తుతానికి ఇదుంచు" అంటూ రెండువేలు చేతిలో పెట్టబోయిన అన్నగారిని విదిలించి పారేసింది.

మూడుముళ్లు పడకముందే పెండ్లి మాటలు విడిచి డబ్బు అక్కడపోతే అని బాధపడింది కాంతమ్మగారు.

బ్రతిమాలినా లాభం లేకపోవటంతో మాటామాటా పెరిగి నవ్వెంతంటే నువ్వెంతనుకున్నారు. నీముఖం చూడకూడదంటే నీ పేగకూడా వినకూడదనుకున్నారు.

"పదివేలు పట్టుకొచ్చినప్పుడే నీకూతురు నాకుమ్మాయి ఎక్కుతుంది" అని కోడుకును తీసుకుని వెళ్ళిపోయారు దంపతులు.


ఇప్పుడు విరివిగా లభ్యమగుచున్నవి


రావల్‌గావ్

వారి లాకో బాన్ బాన్



మీకు ప్రియమైన రావల్‌గావ్ వారి లాకో బాన్ బాన్ యిప్పుడు సమృద్ధిగా లభించుచున్నవి. రావల్‌గావ్ వారి లాకో బాన్ బాన్ దీనికి యిదే సాటి. మీరు రావల్‌గావ్ వారివే కొనండి.






pratibha-60/2 Telugu

అమ్మకపు ఏజంట్లు:
మెసర్సు మోతీలాల్ గిర్‌ధరిలాల్ అఘర్‌కర్
మాలెగావ్, నాసిక్ జిల్లా.

మద్రాసు, కేరళ రాష్ట్రములకు సబ్ ఏజెంట్లు: మెసర్సు: నిమిచంద్ పరాస్‌మల్ & కంపెని, 128-ఏ, నైనప్పనాయక్ వీధి, మద్రాసు-3; (2) ఆంధ్రప్రదేశ్ సబ్ ఏజెంట్లు: మెసర్సు వి. మిలింద్ & కంపెని, 15-8-350 బేగం బజారు, హైదరాబాద్.

## పూర్తి మీ అదృష్టం చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నది, మీ సరియైన దర్శనుకురించినీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, వ్యాజ్యముల నిక్షేపములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభము పొందుటకు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జిలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

# మగువ మనసు

అనుకొని ఈ సంఘం ఎక సర్వస్వం చేయి పోయారు సుబ్బారావుగారు.

ఎన్ని రాయబారాలు జరిపించినా ఫలితం శూన్యమయింది. బతిమాలి భంగపడ్డారు.

రమణమూర్తి మెతకమనిషి. ఏది నాడకరు చేసేగాని తనుస్వయంగా చేయగల చొరవ అతనికి లేదు—మందబుద్ధి.

అమ్మ చెప్పినమాట తెదనగల వ్యక్తిత్వం అతనికి లేదు.

ఉన్న కొద్ది పొలం అమ్మి కూతురు కాపురం నిలబెడదామనుకున్న సుబ్బారావు గారిని సావిత్రే వారించింది.

"నేనుకూడా నీ కొడుకుననుకో నాన్నా! వాళ్ళకివ్వదలుచుకున్న పదివేలూ నాచదువుకి పెట్టి అన్నయ్యతోపాటు చదివించు. డబ్బుని అంతగా ప్రేమించేవారింటికివెళ్ళి మట్టుకు నేను బావుకునేదేమిటి? వాళ్ళు కావాలను కున్నది పదివేలు — కాని నేను కాదు!" అంది.

అన్నగారుకూడా ఆ అమ్మాయికి అండగా నిలిచాడు.

ఫలితంగా కాలేజిలో చేరింది సావిత్రి. రమణమూర్తి మట్టుకు ఇంకా ఆ గండం గడవలేదు!

'నిక్షేపంలా ఆ పిల్లుంది—మావాడికేం తక్కువ—'ఊళ్ళేలాలా?'' అన్న వాళ్ళ అమ్మమాట అతనికి వేదాక్షరం.

ఆ రెండు కుటుంబాలూ రాను రాను ఇంకా ఎడమయిపోయాయి.

సావిత్రి మట్టుకు తన లక్ష్యంకేసి సాగి పోతున్నా, కర్తవ్యం మాత్రం విస్మరించ లేదు. ఉత్తరాలద్వారా భర్తతో సంబంధం ఉంచుకుంటూ అతన్ని చదువుకునేందుకు ప్రోత్సహిస్తూ ఉండేది!

ఇంటర్లో ఫస్టుక్లాసులో పాసయి ఆనర్సుకి వెళ్ళిపోయింది.

చెడిన సంబంధాలు బాగుపడకుండా చూసేందుకు, విడిపడిన కుటుంబాల మధ్య అగ్నిహోత్రం చల్లారకుండా—ప్రయత్నించేవాళ్ళు మన సంఘంలో కొల్లలు. పల్లెటూరి విషయం సరేసరి!

సావిత్రిమీద అపవాదులు కల్పించడం లేకుండా లేవదీశారు.

కాని, వేటికీ చెదరని ఆ అమ్మాయి ధైర్యానికి అప్పట్లో జోహారులర్పించాను నేను,

సావిత్రి ఆనర్సు చదివే రోజుల్లోనే ఇక్కడ రమణమూర్తికి మళ్ళీ వివాహం చేద్దామని వాళ్ళవాళ్ళు తీవ్రంగా ప్రయత్నించారు.

కాని అతనుమట్టుకు అంతకన్న గట్టిగా ఆ ప్రయత్నాలని వ్యతిరేకించాడు!

అతనికి అంత ధైర్యం కలగటం శుభోదయానికి నాంది అని ఆనందపడ్డాను. హిందూ స్త్రీ బహుశ అంతరాంతరాలలో — అతనికి కూడా తెలియకుండా — సావిత్రిమీద ప్రేమ ఉంచుకుంటా!

అంతే — తరువాత సావిత్రి ఆనర్సు పాసుకావటం, ఉద్యోగంలో చేరటం జరిగాయి.

నేను సంసారంలో పడటంతో అంతటితో వీళ్ళిద్దరు మర్చిపోవటం జరిగింది ఆనాటికీ, ఈనాటికీ — ఇప్పుడే నాల్గో అమ్మాయి పేరు వినబడేం !

జీవితం ఆరంభంలోనే దెబ్బతిని, దాన్ని సరిదిద్దుకుని ఉన్నంతలో భవిష్యత్తుని బాగు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న ఆ అమ్మాయి ప్రయత్నం కొనసాగనివ్వటమా — లేక మిత్రుడిగా నా కర్తవ్యం నెరవేర్చేందుకు నాకు తెలిసిన సంగతులు మా చెలపతి కి వ్రాయటమా — అన్న మీమాంసలో పడిపోయాను.

వసంతని అడుగుదామనుకున్నాను గాని అది చెప్పలేయే సలహా పూహించుకోవటం వలన అడగలేదు.

రోజులు నెలలుగా మారి నెలలూ అదృశ్యమయ్యాయి.

చెలపతి దగ్గరనుంచి శుభలేఖ కోసం ఎదురుచూస్తుంటే ఒకరోజు ఉత్తరం వచ్చింది!

అనివార్య కారణాలవలన పెళ్ళి ఆగిపోయింది : సావిత్రి తన త్యాగానికి రాజీనామా ఇచ్చేసి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయింది. ఎక్కడికి వెళ్ళిందో తెలియదు! వివరాలు స్వయంగా తెలియచేస్తాట!

'పెళ్ళి' — అన్నమాట ఎంత ఆశ్చర్యం కలిగించిందో ఇది అంతా అయింది.

తరువాత నాకు కుతూహలం కలిగి మా బావమరిది వస్తే విషయం అడిగాను —

సావిత్రి రెండో పెళ్ళి విషయం రమణమూర్తిని ఆశ్చర్యంలో చేసేసింది. చివరికి ఒకరోజున ఒక శుభలేఖ అతనికి స్వయంగా పంపుతూ —

"ఈ క్షణం వరకూ నేను మీ భార్యనే! గతంలో నేను చేసినదాంట్లో అవమానపడి తలవంచుకోవలసిన పని ఒక్కటీ లేదు. ఈ పెండ్లికి నేను మనస్ఫూర్తిగా సిద్ధపడలేదు. మీరు నా పరిస్థితిని, నన్ను — సహృదయంతో అర్థం చేసుకోండి. మీకూ సుఖంలేదు.... నాకూ మనశ్శాంతి లేదు.

"నామీద దయఉంచి ఈ క్షణంలో నయినా రండి. ఎక్కడ — ఉన్నా ఎలా ఉంచినా అలా ఉంటాను. ఈ పాడు ప్రపంచానికి దూరంగా పోయి బ్రతుకుదాం" అని రాసిందట.

అది అందిన మర్నాడు ఎవరికీ చెప్పకుండా ఇంట్లోంచి వెళ్ళిపోయాడుట రమణమూర్తి!

ఇదీ కథ.

భార్యమీద మమత చావలేక, అమ్మమాట కాదనగల తెగింపు లేక — ఏమి చెయ్యాలో, ఎటు నిర్ణయించాలో, ఎవరిమాటని వినాలో తెలియని అయోమయ స్థితిలో ఉన్న భర్తని ఒక్క దెబ్బతో తనవైపు తీసుకుంది!

వెనకటి సావిత్రి యాగాంతరాలు చూసి తేల్చుకునేందుకు స్వయంవరం చాటింపించింది.

ఈ సావిత్రి ఒక పెళ్ళిని ఆయుత్తపరిచి ఆ శుభలేఖతో భర్తలోని మమతానురాగాన్ని మేల్కొలిపి తనవాడిని చేసుకుంది!

ఆ అమ్మాయి తెలివితేటలకి, కార్యదీక్షకి విభ్రాంతుడినయిపోయాను! ఆమె విజయానికి ఆనందం కలిగింది.


కాని అనుకున్న ఆశయంగా మా చెలపతిని వాడుకోవటం నాకు కష్టం కలిగింది.

★


PAKCO పాకో స్లో-స్పీడ్, కోలు స్టార్టింగ్, క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన వత్తిడి
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును



* బాష్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు

మద్రాసు ఆంధ్ర, కర్నాటక, కేరళ రాష్ట్రములకు ఏజంట్లు.

Grams: "LAMP"

Phone: 3617

K. S. SHIVJI & CO., (Estd. 1903)

పోస్టు బాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1

రీటా మీ కేశ సంబంధమైన సమస్యలను తొలగించును!


కేశములకు ఆకర్షణ చేకూర్చి నల్లగానూ, ఒత్తుగానూ పెంచును.



మనోహరమైన, నల్లని, నిడుపాటి కేశ సంపదగల శిరముకంటె అందమైనది వేరొకటి లేదు. దీనికి రీటాపై ఆధారపడండి....ఇంతేగాక ఇది బట్టతల, చుండ్రు, నెరయుట రానీయదు.

రీటాను కొబ్బరినూనె లేక మంచి నూనెలోగాని కలిపి, బాగుగా ప్రతిదినం రాయండి.

ప్రతిచోటా దొరకును



రీటా అందమైన కేశములను పెంచును.

రిటో కంపెని, మద్రాసు.

R.1-76